

ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన గురడికాపు రెడ్డి సంఘం సభ్యులు

# బీఆర్‌ఎస్‌లోకి భారీగా చేరికలు

- గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

ఆర్మూర్, నవంబర్21: ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలోని ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం ఆర్మూర్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన కుల సంఘాలు, యువజన సంఘాల, మహిళలు భారీ సంఖ్యలో తరలివచ్చి బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆశన్నగారి జీవన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆలూర్ మండలం ఢీకంపల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్, వడ్డ, పద్మశాలీ సంఘాల సభ్యులు, ఆలూర్ మండలం మచ్చర్ల గ్రామానికి చెందిన వృద్ధుల సంఘ సభ్యులు, ఆర్మూర్ మండలం రాంపూర్ గ్రామానికి సుద్దపల్లి ముత్తెన్న, బంటు భూమన్నతోపాటు వారి అనుచరులు, ఆలూర్ మండలం మచ్చర్ల గ్రామానికి చెందిన దేవాంగ సంఘం సభ్యులు, గౌడ సంఘం సభ్యులు, బీసీలోని 16 కుల సంఘాల సభ్యులు, అంబేద్కర్ మాల సంఘం, మాదిగ సంఘం సభ్యులు వారి పూర్తి మద్దతును బీఆర్‌ఎస్‌కు తెలుపుతూ ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. వారికి జీవన్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి తగిన గౌరవం ఉంటుందని, ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తన గెలుపునకు కృషి చేయాలని కోరారు.



జీవన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన మచ్చర్ల అంబేద్కర్ మాల సంఘం సభ్యులు

**మూడోసారి ఆశీర్వదించండి**

ఆర్మూర్ ఎమ్మెల్యేగా మూడో సారి ఆశీర్వదించాలని జీవన్‌రెడ్డి కోరారు. ఆలూర్ మండలం మచ్చర్ల గ్రామంలో అంబేద్కర్ మాల సంఘం, మాదిగ సంఘం, గురడి కాపు రెడ్డి సంఘం, బీసీ సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. తనకు మద్దతు ఇచ్చి ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మూడోసారి ఆర్మూర్ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తాను పదేండ్ల పాలనలో ఆర్మూర్‌ను అన్ని రకాలుగా అభివృద్ధి చేశానని, మూడో సారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని జీవనరెడ్డి తెలిపారు. ఆర్మూర్ ఎంపీపీ పస్క నర్సయ్య, బీఆర్‌ఎస్ నాయకులు, వివిధ కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

మచ్చర్లలో వృద్ధులను కలిసిన జీవన్‌రెడ్డి బ్యాలెట్ పేపర్‌ను చూపుతూ ఒకటో నంబర్‌లో ఉన్న కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఆలూర్ మండల కేంద్రంలో జీవన్‌రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## పట్టణంలో ప్రచారం..

ఆర్మూర్‌టౌన్, నవంబర్21: పట్టణంలోని గోల్‌బంగ్లా వద్ద మంగళవారం రాత్రి ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

# 'బీఆర్‌ఎస్ వెంటే ఉంటాం'



మాట్లాడుతున్న టీ ఎమ్మార్పీఎస్ నాయకులు

ఆర్మూర్‌టౌన్, నవంబర్21: రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ వెంటే ఉంటామని మాదిగ సంఘాల యునైటెడ్ ఫ్రంట్ చైర్మన్ కొక్కెర భూమన్న, టీఎమ్మార్పీఎస్ నాయకుడు ఇటుకరాజు అన్నారు. పట్టణంలో మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మాదిగలను మోసం చేసిందని అన్నారు. సీఎం కేసీఆర్ ఎస్సీ రిజర్వేషన్ కోసం ఏకగ్రీవ తీర్మానం చేసి పంపినప్పటికీ, కేంద్రప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను నమ్మే పరిస్థితిలో మాదిగలు లేరని అన్నారు. కార్యక్రమంలో తెలంంగాణ మాదిగ హక్కుల దండోరా (టీఎంహెచ్‌డీ) వ్యవస్థాపక అధ్యక్షుడు జన్ను కనకరాజు మాదిగ, జాతీయ అధ్యక్షుడు వేముల బలరాం, టీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి లక్ష్మణ్, మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు మన్నెపు సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దీక్షలు ప్రారంభం



అయ్యప్ప దీక్ష స్వీకరించిన స్వాములు

ఆర్మూర్‌టౌన్, నవంబర్21: పట్టణంలోని జంబి హనుమాన్ అయ్యప్ప స్వామి ఆలయంలో మంగళవారం పలువురు భక్తులు అయ్యప్ప మాల ధరించి దీక్ష ప్రారంభించారని గురుస్వామి నగేశ్ శర్మ తెలిపారు. 41 రోజుల పాటు స్వాములు ఉదయం, సాయంత్రం పూజ కార్యక్రమాలతో పాటు భజన కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు.



ఆర్టీసీ కాలనీవాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సమీమణి రజితారెడ్డి



మచ్చర్ల గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ పస్క నర్సయ్య



ఆర్మూర్ పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

# జోరుగా బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం

- జీవన్‌రెడ్డిని గెలిపించాలంటూ ఓటర్లకు వేడుకోలు
- పాల్గొన్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సతీమణి రజితారెడ్డి, పార్టీ నాయకులు

మాక్లూర్, నవంబర్ 21: కారు గుర్తుకు ఓటు వేసి జీవన్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. మానిక్‌బండార్ పరిధిలోని ఆర్టీసీ కాలనీ, మహాలక్ష్మీనగర్ కాలనీల్లో మంగళవారం ఆర్మూర్ అభ్యర్థి, ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి సతీమణి రజితారెడ్డి ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కాలనీవాసులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. కాలనీల్లో చేపట్టిన అభివృద్ధి పనులపై ఆమె మాట్లాడారు. మూడోసారి ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఆర్టీసీ కాలనీ, మహాలక్ష్మి కాలనీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించి ఎమ్మెల్యే సహకారంతో తోడ్పాటునందిస్తామన్నారు. ఆమె వెంట బీఆర్‌ఎస్ నాయకులు ఆకుల విజయ, రజనీశ్, రాజేందర్, మహేశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు. ముల్లంగి(బి), మాక్లూర్ గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మైనార్టీ కాలనీల్లో ప్రచారం నిర్వహిస్తూ మ్యానిఫెస్టోలో పథకాలను వివరించారు. ఎమ్మెల్యేను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. సర్పంచ్ అశోక్‌రావు, కోఆప్షన్ సభ్యులు అహ్మద్, కరీం, గోపాల్, భోజన్న, రామన్న, గంగాధర్ పాల్గొన్నారు.

## మచ్చర్ల గ్రామంలో..

ఆర్మూర్, నవంబర్21: ఆర్మూర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆశన్నగారి జీవన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆలూర్ మండలం మచ్చర్ల గ్రామంలో ఆర్మూర్ ఎంపీపీ పస్క నర్సయ్య ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలు, మచ్చర్ల గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి జీవన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.

## పట్టణంలోని 32వ వార్డులో..

ఆర్మూర్‌టౌన్, నవంబర్21: పట్టణంలోని 32వ వార్డులో బీఆర్‌ఎస్ నాయకులు సుఖేశ్ వర్మ, శ్యామ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు.